RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01సంపుటి02పేజీలు08సోమవారం16 జూన్ 2025

## ఏసీబీ విచారణకు కేటీఆర్





మన సాక్షి గొంతుక డెస్క్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్)కు అవినీతి నిరోధక శాఖ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ రేసు కారు కేసులో ఆయనను జూన్ 16వ తేదీన ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాలని కోరారు.ఇదే కేసులో ఇది కేటీఆర్‌కు రెండోసారి నోటీసులు కావడం గమనార్హం. ఏసిబిఇప్పటికే మే 26వ తేదీన హాజరుకావాలని నోటీసులు ఇచ్చినప్పటికీ, కేటీఆర్ అప్పటికే విదేశీ పర్యటనలో ఉండటంతో విచారణకు హాజరు కాలేకపోయారు. తాజాగా విదేశీ పర్యటన ముగిసిన నేపథ్యంలో మరోసారి నోటీసులు పంపించడంతో బీఆర్ఎస్ వర్గాల్లో ఉద్విగ్నత నెలకొంది. విచారణలో ఏం జరుగుతుందన్నది రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

## విద్యార్థుల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం



మన సాక్షి గొంతుక డెస్క్ విద్యార్థుల భవిష్యత్ కోసం ఎంత ఖర్చయినా భరించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.విద్యార్థులతో మాట్లాడిన ఆయన, వారి భవిష్యత్ బాగుండాలని ఆకాంక్షించారు. 1901లో అనాథ విద్యార్థుల కోసం ఈ పాఠశాల స్థాపించబడిందని, 1953లో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ దీనికి 'విక్టోరియా మెమోరియల్ స్కూల్'గా నామకరణం చేశారని గుర్తు చేశారు.ఇక్కడి విద్యార్థుల సంక్షేమం తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

## ఎన్నికలకు సిద్ధం అవ్వండి




మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తాజాగా కీలక ప్రకటన చేశారు.మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ఉంటాయన్నారు. ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.లోకల్ బాడీ ఎన్నికలు రాబోతున్న నేపత్యంలో%ూ% గ్రామాల్లో నాయకుల మధ్య సఖ్యత ఉండాలని సూచించారు. నాయకులు ఎవరైనా ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వండి.ఎన్నికలకు రావడానికి 15 రోజుల గడువు మాత్రమే ఉంది కాబట్టి%ూ%. మీ మీ గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ఎన్నికలకు సిద్ధం అవ్వండి. రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల్లో గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్న అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుంది..వారం రోజుల్లో 'రైతు భరోసా', సన్నాలకు బోనస్సు రైతుల ఖాతాల్లో జమచేస్తామన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నేతలదేనని చెప్పారు. అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

## కుప్పకూలిన వంతెన 25 మంది గల్లంతు..!



మన సాక్షి గొంతుక డెస్క్ పూణెలో ఘోర ప్రమాదం జరిగింది. ఆదివారం మధ్యాహ్నం ఇంద్రాయణి నదిపై పురాతన కూలిన వంతెన కూలింది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు.పుణె జిల్లాలోని మావళ్ తాలూకాలోని తలెగావ్ దాభాడే వద్ద విషాదం చోటు చేసుకుంది. ప్రసిద్ధ పర్యాటక ప్రాంతం కుండమళా వద్ద ఆదివారం మధ్యాహ్నం 3.30గంటల సమయంలో ఇంద్రాయణి నదిపై ఉన్న పాత బ్రిడ్జ్ ఆకస్మాత్తుగా కూలింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు మృతి చెందారు. 20 నుంచి 25మంది బ్రిడ్జి కింద ప్రవహిస్తున్న ఇంద్రాయణి నదిలో గల్లంతయ్యినట్లు తెలుస్తోంది.




## ఆర్టీసీ లో తొలి మహిళా డ్రైవర్

మన సాక్షి గొంతుక డెస్క్ సరిత పేరు సోషల్ మీడియాలో మారుమోగిపోతోంది. తాజాగా ఆర్టీసీలో తొలి మహిళా డ్రైవర్‌గా చేరిన వాంకుడోతు సరితకు సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియా ప్లాట్‌ఫాం 'ఎక్స్' వేదికగా స్పెషల్ విషెస్ చెప్పారు. అవకాశాలు వస్తే మహిళలు ఏ రంగంలోనైనా రాణించగలరని, ఆత్మవిశ్వాసంతో ముందుడుగు వేసిన సరితకు ఆయన అభినందనలు తెలియజేశారు.ప్రస్తుతం ఆర్టీసీ బస్సులకు మహిళలనే యజమానులుగా చేస్తున్న సందర్భంలో.. మహిళా డ్రైవర్ నియామకం ఒక కీలక ముందడుగు అని పేర్కొన్నారు. మహిళలు విద్య, విజ్ఞానం, వృత్తి, వ్యాపారం, క్రీడలు, సైన్యం వంటి అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్నారని తెలిపారు. సరిత అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు

## ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధన..



మన సాక్షి గొంతుక డెస్క్ తాజాగా మరో సంచలన ఒప్పందం చేసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధనా సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో విశేష సేవలు అందిస్తున్న వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన 6 ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఇకనుంచి అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలు అందనున్నాయి.ఈ మేరకు వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థలతో రాష్ట్ర విద్యా శాఖ అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో అవగాహన ఒప్పందాలు చేసుకున్నారు. రోహిణి నందన్ నీలేకని నేతృత్వంలోని ఎక్ స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే అధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్దార్ నిర్వహిస్తున్న పైజమ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ అధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ లాంటి పేరొందిన సంస్థలతో విద్యా శాఖ ఎం ఓ యు కుదుర్చుకుంది.రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో ప్రమాణాలు పెంచాలన్న సీఎం రేవంత్ నిర్ణయం మేరకు ఆయా సంస్థలు ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఆసక్తి చూపుతున్నాయి. దేశంలో పేరొందిన సంస్థల భాగస్వామ్యంతో ఈడి టెచ్ సదుపాయాలు కల్పించడం వల్ల రాష్ట్ర విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు అవకాశం ఉంది.

మన సాక్షి గొంతుక

సోమవారం16 జూన్ 2025

# ప్రజలందరికీ ఉచిత విద్య వైద్య సౌకర్యాలు కల్పించాలి..

## కేంద్రాన్ని కోరిన బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 15 హైదరాబాద్ కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలందరికీ ఉచిత విద్య వైద్య సౌకర్యాలు కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు.ఆదివారం నాడు హైదరాబాదులోని బీసీ హక్కులసాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో విడుదల పత్రికా ప్రకటనలో.దేశలోని రాబోయే తరం విద్యార్థులకు ఉచిత విద్య దేశ ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తే భారతదేశం ఎంతో ప్రగతి సాధిస్తుందని ఉచిత విద్య అందిస్తే అందరూ ఆయా రకాల ఉద్యోగాల్లో స్థిరపడి తమకు కావాల్సిన బర్రెలు గొర్రెలు చాపలు కొనుక్కుంటారని కేంద్ర,,రాష్ట్ర ప్రభుత్వాలు బిచ్చాలు వేయాల్సిన అవసరం ఉండదు అని ఆయన అభిప్రాయపడ్డారు. స్వాతంత్రం వచ్చిన ఈ 8 దశాబ్దాల కాలంలో ప్రజలను పాలకులు బిచ్చగాళ్లు గానే పరిగణిస్తూ... ఎన్నికల సందర్భంగా అనేక తాయిలాలు ప్రకటిస్తూ ఓట్లు దండుకుని అధికారాన్ని అనుభవిస్తున్నారని, కానీ ప్రజలకు అత్యంత అవసరమైన విద్యా వైద్య ఉద్యోగ ఉపాధి రంగాల్లో మెజారిటీ ప్రజలైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం సుమారు ఏడాది క్రితం ఘనంగా ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ కార్డులు తెలంగాణ రాష్ట్రంలో ఇంతవరకు జారీ కాలేదని, మీసేవ కేంద్రాలకు కూడా ఏ విధమైన సమాచారం అందలేదని ఆధార్ కార్డు ద్వారా కే వై సీ తీసుకుంటే హాస్పిటల్ వాళ్ళు దానిని వైద్యానికి ఒప్పుకుంటామని అంటున్నారని, ఇంతవరకు ఆపత్రాలను చూపించి వైద్యం చేయించుకునే వాళ్ళు ఎవరు కూడా లేరని మరొక విషయం ఏమంటే ఆరోగ్య పథకం ఎమర్జెన్సీలో హాస్పిటల్ చేర్చుకున్న వారికి వర్తిస్తుందని అంటున్నారని, అవుట్ పేషెంట్లకు ఈ పథకం పనికిరాదని అంటున్నారని 70 సంవత్సరాల నిండిన కోట్ల మందిలో ఎంతమందికి ఈ పథకం సహాయపడుతుందని పైగా ఐదు లక్షల పథకం ఏడాదికి భార్యాభర్తలు కలిసి ఉంటుందని కేవలం ఆధార కార్డు ద్వారా అందరికి ఏ అడ్డంకులు లేకుండా సూచించిన వైద్యశాలలో కల్పిస్తే ఏ ఇబ్బంది కూడా ఉండదు కదా అని ప్రస్తుతం ఈ పథకం పూర్తిగా ఎవరికీ అర్థం కావడం లేదని ఉచిత వైద్యం అందరికీ అందేలా ప్రభుత్వం తగు కార్యాచరణ చేపట్టాలని ఆయన కోరారు



# ఏ యం సి ఆధ్వర్యంలో ఘనంగా మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

మన సాక్షి న్యూస్ /మధిర ప్రతినిధి మంద అశోక్మదిర మార్కెట్ యార్డ్ లో గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక విద్యుత్ శాఖ ప్రణాళిక శాఖ మాత్యులు మల్లుబట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సూరంశెట్టి కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చావా వేణు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ మాజీ సర్పంచ్ లు బొమ్మకంటిహరిబాబు కర్నాటి రామారావు సూర్యదేవర కోటేశ్వరరావు ఎర్రపాలెం మండల నాయకులు చెరుకూరు కృష్ణారావు కె పి ఆర్ హెూమ్స్ అధినేత యరమల పూర్ణచంద్రారెడ్డి మైలవరపు చక్రి యువజన కాంగ్రెస్ మదిర మండల ఉపాధ్యక్షుడు సాలిక సురేష్ మరియు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ఫాదర్స్ డే సందర్భంగా కవి సమ్మేళనం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:నాన్న గొప్పతనం వెలకట్టలేనిదని,ప్రేమ పంచిపెట్టడంలోను బరువు బాధ్యతతో కూడిన జీవనం అనిర్వచనీయమైనదని అంటూ కవులు పలువురు కవితా గానంలో పేర్కొన్నారు.ఆదివారం జనగామ పట్టణంలోని గణేష్ వాడలో కవులు కళాకారుల ఐక్యవేదిక జనగామ ఆధ్వర్యంలో ఫాదర్స్ డే సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించారు.పిల్లల ఎదుగుదలకు కష్టపడే స్వభావం,వ్యక్తిత్వం ఎంతో గొప్పదని,సహనం,త్యాగం నాన్నకు వారసులు ఇచ్చే ఆభరణాలని కవితలు,పాటల్లో తెలియజేసారు.ఈ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో జి.వై.గిరి ఫౌండేషన్ చైర్మన్ జి.కృష్ణ,శ్రీశ్రీ కళా వేదిక రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు లగిశెట్టి ప్రభాకర్,అభినందన కల్చరల్ సొసైటీ ఫౌండర్ అయిలా సోమనర్సింహచారి,కవి హృదయం సాహిత్య వేదిక వ్యవస్థాపకులు పెట్లోజు సోమేశ్వరాచారి,జెఎస్ కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో ఆదినేత,సంగీత దర్శకులు చిలుమోజు సాయికిరణ్,గౌడ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం మనోజ్ కుమార్,కవులు వ్యాఖ్యాతలు పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ వేముల సదానందం,తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటా

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



(మనస్సాక్షి గొంతుక) జూన్ 15 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి 132 - జీడిమెట్ల డివిజన్ ఎం.ఎన్.రెడ్డి నగర్ కాశీ విశ్వేశ్వర ఆలయ కమ్యూనిటీ హాల్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో హ్యాట్రిక్ విజయంతో మూడవసారి ఎమ్మెల్యేగా గెలిచిన కెపి.వివేకానంద్ సన్మానిస్తూ “సన్మాన సభ” ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ను ప్రజలు భారీ గజమాలతో సత్కరించారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమాన్ని చూసి నిండు మనసుతో నన్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. కార్యక్రమంలో భాగంగా కాలనీలోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం పునః నిర్మాణ పనులకు ముందుకు వచ్చి తమ తోడ్పాటునందిస్తున్న దాతలను ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్కరింపచేశారు.ఈ కార్యక్రమంలో ఎం. ఎన్. రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు టెంపుల్ కమిటీ చైర్మన్ ఎస్. గోవర్ధన్ రెడ్డి, కాలనీ ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి భరత్, దేవాలయ ప్రధాన కార్యదర్శి శివరాం రెడ్డి, కోశాధికారి రాము, కాలనీవాసులు లక్ష్మీ మోహన్, మోహన్ రావు, సంజీవరావు, చంద్రారెడ్డి, హరికృష్ణ, కిరణ్ కుమార్, బాల శ్రీనివాసమూర్తి, చంద్రశేఖర్, నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, కాలే నాగేష్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, సంపత్ గౌడ్, బాల మల్లేష్, ఆటో బలరాం, విజయ్ హరీష్, మహిళా నాయకురాలు ఇంద్రా రెడ్డి, శ్రీదేవి రెడ్డి, కల్పన తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ కక్ష సాధింపుతోనే కేటీఆర్ కి నోటీసులు

## కేటీఆర్ గారికి నోటీసులు ఇవ్వడంపై తీవ్రంగా మండిపడ్డ కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్.

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిది కాంగ్రెస్ ప్రభుత్వం నోటికివచ్చిన హామీలన్నీ ఇచ్చి ప్రజలను నమ్మబలికి గద్దెనెక్కిన తర్వాత, పాలన చేతగాక తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న తీరును ప్రజల్లో ఎండగడుతున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైన కక్షసాధింపు చర్యగా రేవంత్ రెడ్డి చేతిలో కీలుబొమ్మలగా పనిచేస్తున్న ఏసీబీ మరోసారి నోటీసులు ఇచ్చిందని అన్నారు. ఫార్ములా ఈ-కార్ రేస్ నోటీసులపై స్పందించిన కేటీఆర్ తను లైవ్ డిటెక్టర్ పరీక్షలకు సిద్ధంగా ఉన్నానని, ఓటుకు నోటు అంశంలో రేవంత్ రెడ్డి కేసు కూడా ఏసీబీ దగ్గర విచారణలో ఉన్నందున లైవ్ డిటెక్టర్ పరీక్షలకు రేవంత్ సిద్ధంగా ఉండాలన్న సవాళును స్వీకరించి రేవంత్ రెడ్డి దమ్ముంటే పరీక్షలకు రావాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అసమర్ధన పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి అందినకాడికి దండుకొని పక్కకు జరగాలని రేవంత్ రెడ్డి, తన ప్రభుత్వం చూస్తున్నట్టుగా అనిపిస్తుందని, దయచేసి తెలంగాణ ప్రజలంతా కూడా జాగృతులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు వంగూరు దిలీప్, సీనియర్ నాయకులు ఎండి.జహంగీర్, కేటీఆర్ సేన సోషల్ మీడియా ఇంచార్జ నరేంద్ర చారి, కేటీఆర్ సేన ఎల్లారెడ్డిపేట ఇన్చార్జ్ సాకీర్, మండల ప్రధాన కార్యదర్శి మనీష్, సురేష్, శేఖర్ చారి, రాజు, మల్లేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీరోజు చక్కటి శుభారంభానికి వేదిక “ కేఫ్ స్టోరీ నిలవాలి

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



(మన సాక్షి గొంతుక) జూన్ 15 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి 132 - జీడిమెట్ల డివిజన్ సుచిత్రా చౌరస్తాలో బిఆర్ఎస్ యూత్ నాయకులు కె.జి.గిరి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన “కేఫ్ స్టోరీ” ని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కుత్బుల్లాపూర్



డివిజన్ కార్పొరేటర్ కె.ఎం.గౌరిష్ గారితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీరోజు చక్కటి శుభారంభానికి వేదిక కేఫ్ స్టోరీ” నిలవాలని, మధురమైన కాఫీ స్నాక్స్ ను వినియోగదారులకు అందిస్తూ దినదినాభివృద్ధి చెందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, రాజు ఎషబోయిన పాల్గొన్నారు.



# పలు గ్రామాల్లో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

ఖిల్లా గణపూర్ మండల్ జూన్ 15(మన సాక్షి గొంతుక ): పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ విభాగానికి చెందిన భువనేశ్వర్ రెడ్డి తల్లి శోభమ్మ దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై నివాళులు అర్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.పెబ్బేరు మండలం యాపార్ల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి ఆరోగ్యం బాగోలేదని తెలుసు కొని వారి నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి ని తెలుసు కొని పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి. మాజీ మంత్రి వెంట మండల్ అధ్యక్షుడు వనం రాములు పార్టీ నాయకులు సత్య రెడ్డి పెద్దింటి వెంకటేష్ సోషల్ మీడియా కన్వీనర్ వడ్డే రమేష్ మాజీ ఎంపీటీసీ శివ శంకర్ గౌడ్ మజీద్ యాపార్ల ఆనంద్ హరిప్రసాద్ రెడ్డి గట్టయ్య మద్దిలేటి నవీన్ నర్సింహా మూర్తి గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# ఇందిరా పార్క్ ధర్నాను జయప్రదం చేయడానికి పెద్ద ఎత్తున తరలి రావాలి



(మన సాక్షి గొంతుక) జూన్ 15 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా తేదీ 17జూన్ నాడు నిర్వహించే ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చెయ్యాలని నేడు షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో వామపక్ష పార్టీల సమక్షంలో గోడ పత్రిక ఆవిష్కరించిన సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసుఫ్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశంలో మావోయిస్టు లను ఏరివేత పేరుతో చంపుతాం అని బహిరంగాగా ప్రకటించడం రాజ్యాంగం కల్పించిన మనిషి జీవించే హక్కును కాలరాయడమే ,చర్చలు జరుపడానికి సిద్ధం ప్రకటించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమాని,ఇతర దేశాలతో చర్చలు జరుపడానికి సిద్ధమైన ప్రభుత్వం,స్వంత పౌరులతో చర్చలు జరపకపోవడం బీజేపీ దుర్నితిని తెలియచేస్తుందని, ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టు లను అంతం అనే పేరుతో ఖనిజాలను అడవులను కార్పొరేట్ సంస్థలకు ధరదత్తం చెయ్యడేమనని పర్యావరనం ను కాపాడుకోవాలంటే ఆపరేషన్ కాగార్ ను ఆపాల్సిందే నని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలాని పిలుపునివ్వడం జరిగింది సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్ జిల్లా కార్యదర్శి సిపిఎం మండల కార్యదర్శి లక్ష్మణ్ సిపిఐ ఎమ్మెల్యే నాయకులు అనురాధ శివ బాబు మాస్ లైన్ కార్యదర్శి ప్రవీణ్ సిపిఎం నాయకులు అంజయ్య సత్యం స్వాతి ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నర్సింహారెడ్డి,వంశీ, జంబూ,లక్ష్మి,సిపిఎం నాయకులు శ్రీను,కరుణాకర్,ఎమ్ డి బాషా తదితరులు పాల్గొన్నారు.

# శిల్పకళకు ఆధ్యుడు విశ్వకర్మ :

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





(మనసాక్షి గొంతుక )జూన్ 15 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి 129 – సూరారం కాలనీ డివిజన్ సూరారం గ్రామంలోని విశ్వకర్మ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన విరాట్ విశ్వకర్మ భగవాన్ విగ్రహాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వకర్మ ప్రాచీన శిల్పకళకు ఆధ్యుడని అన్నారు. ప్రతీ సంవత్సరం విశ్వకర్మ జయంతి కుత్బుల్లాపూర్ లో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ జి. హేమలతా సురేష్ రెడ్డి,విశ్వకర్మ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సదానందం, పోచమ్మ దేవాలయం చైర్మన్ ఎస్.జీవన్ రెడ్డి, శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షులు పి.కృష్ణమాచారి, కార్యనిర్వహక అధ్యక్షులు కమ్మరి లక్ష్మణా చారి, సమ్మి రెడ్డి, వాసుగుప్త, పెంటాచారి, సోమచారి,రామాచారి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కనకచారి, కస్తూరి బాల్ రాజ్, కమలాకర్, ఏవీ శేషా చారి, తెలంగాణ సాయి పాల్గొన్నారు.

# జేపీసీ అడ్హాక్ కమిటీకి కొత్త కన్వీనర్లు ఎంపిక

## గ్రామపంచాయతీ సిబ్బందికి శాశ్వత ఉద్యోగ భద్రత డిమాండ్







మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం (చిక్కిరి.శ్రీకాంత్) గ్రామపంచాయతీ ఉద్యోగ సంఘాల హడ్ హక్ కమిటీ ఏర్పాటు.పాల్గొన్న రాష్ట్ర,జిల్లా నేతలు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం దుబ్బచర్ల గ్రామపంచాయతీలో ఆదివారం గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు జరిగింది. సమావేశంలో మూడు సంఘాల రాష్ట్ర అధ్యక్షుల అనుమతితో రాష్ట్ర జేఏసీ అడ్ హక్ కమిటీ కన్వీనర్లను ఎన్నుకున్నారు. సమావేశంలో మూడు సంఘాల రాష్ట్ర అధ్యక్షులు మామిడాల నరసింహులు,సాదుల శ్రీకాంత్,బింగి గణేష్ ల ఆధ్వర్యంలో పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గాను ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు గాను ఐక్య కార్యాచరణ రూపొందించేందుకు ప్రకటించారు.త్వరలో ఈ మేరకు అన్ని సంఘాల బాధ్యులతో మరో సమావేశం ఏర్పాటు చేయనట్లు వారు ప్రకటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోవర్ బిల్ కలెక్టర్లను జీవో 51 నుంచి మినహాయింపు చేయాలని,పంచాయతీ సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించి పెర్మనెంట్ చేయాలని,కారోబార్,బిల్ కలెక్టర్లను పంచాయతీ అసిస్టెంట్లుగా నియమించాలని,గ్రామపంచాయతీలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల సిబ్బందికి కనీస అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర జేఏసీ అడ్హాక్ కన్వీనర్లుగా పిల్లి రవి,మేకల శ్రీధర్,కంజర్ల భాస్కర్,జంగయ్య, వంగ రవీందర్,మురళి,కొండ గొర్ల శీను,అంకం సదానందం,రత్నాపురం పద్మారావు,చిలుక మారుతి.సిహెచ్ మల్లా చారి లను ఎన్నుకున్నారు.హడ్ హాక్ కన్వీనర్లతో తో పాటు అన్ని సంఘాల రాష్ట్ర అధ్యక్షులతో హైదరాబాదులో త్వరలో మరో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వారు వెల్లడించారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,జిల్లా ముఖ్య నాయకులు జొన్నకోటి వెంకటేష్,బాలరాజు,శ్రీనివాస్,దయాకర్ రెడ్డి,ములుగు సురేందర్,రాగల లక్ష్మణ్,పరశురాములు రాజు,విజయ్,సంతోష్ కుమార్,కృష్ణ,కనుకయ్య,రమేష్,తిరుపతి,మహేందర్,శేఖర్ కొమురవెల్లి ప్రదీప్ సతీష్,ప్రభాకర్,గొల్లపల్లి బాబు,ఇప్ప వెంకటేష్,బాలరాజు,ఆంజనేయులు,రాజ్ మీరు, రాజేందర్,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# క్రిసలిస్ హైట్స్" ప్రైమరీ స్కూల్ ను ప్రారంభించిన

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







(మన సాక్షి గొంతుక) జూన్ 15 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి132 – జీడిమెట్ల డివిజన్ ఎం. ఎన్.రెడ్డి నగర్ లో గోపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "క్రిసలిస్ హైట్స్" ప్రైమరీ స్కూల్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.పెద్ద కలలకు ప్రారంభం బుడి బుడి అడుగులతోనే ప్రారంభమనే ఆలోచనతో ఆరంభమైన ఈ క్రిసలిస్ హైట్స్ పాఠశాల ఇప్పటికే బెంగళూరు వ్యాప్తంగా మంచి పేరు గడిచిందని, ఇప్పుడు హైదరాబాద్ లో మన సుచిత్ర ప్రాంతంలో నూతన శాఖను ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు డిజిటల్ క్లాస్ లతో కూడిన విద్యను అభ్యసిస్తూ మంచి పేరును గండించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ శివ కుమారి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పద్మ, సత్య రెడ్డి, దివ్యా భారతీ, సుష్మా, రాను మిశ్రా, రుక్మిణి, రామలక్ష్మి, రాధ, మాధవి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే నాగేష్, బాల మల్లేష్,విజయ్ హరీష్, శ్రీకాంత్, మహిళా నాయకురాలు ఇందిరా రెడ్డి, శ్రీదేవి రెడ్డి, కల్పన తదితరులు పాల్గొన్నారు.



### నిరంతరం నియోజకవర్గ ప్రజల సంక్షేమం,అభివృద్ధికి

## అండగా ఉంటా కూన శ్రీశైలం గౌడ్



(మన సాక్షి గొంతుక) జూన్ 15 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం ప్రజల నుండి వచ్చిన ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారుకూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక చొరువతో జోఫ్లో కంపెనీ కార్మికుల పలు సమస్యలు పరిష్కారమైన సందర్భంగా జోఫ్లో యూనియన్ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ గారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారుఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సన్న బియ్యం, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు,రాజీవ్ యువ వికాస్ పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు పేదల ఆకలి తీర్చే ఏకైక ప్రభుత్వం ఈ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని గుర్తు చేశారు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రజల అభివృద్ధి, ప్రజల సంక్షేమనికి పెద్దపీఠ వేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..



# దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ

ముస్తాబాద్ (మన సాక్షి గొంతుక)తెలంగాణ జూన్ 15 ముస్తాబాద్రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల గూడెం గ్రామంలో కుర్మ కుల బాంధవుల ఆహ్వానం మేరకు తెలంగాణా సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.

## బాల సంస్కారాల వార్షికోత్సవం...



(మన సాక్షి గొంతుక) విశ్వ హిందూ పరిషత్ వనపర్తి జిల్లా,ఖిల్లా గణపూర్ మండల కేంద్రంలోని శ్రీ కుమ్మరి వీధి ఆంజనేయ స్వామి దేవాలయం లో బాల సంస్కారాల వార్షికోత్సవ%శీ% సందర్భంగా పోషకులు పెద్దలు పల్లాటి నాగయ్య ఒక కేంద్రాన్ని సందర్శించి సమీక్ష జరిపి తగు సూచనలు ఈచ్చారు.తరువత అగారం జోతి అమ్మ ఉపాధ్యాయులు కలిసి సంస్కార శిక్షణ విబాగ్ మండల ప్రముఖ్ గా తిరుపతయ్య ఉపాద్యాయుడు సహ ప్రముఖ్గా ప్రకటన చేసి ఓంకారం తెలుపటం జరిగింది.

## రైతు భరోసాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల రైతులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సహాకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాన కాలంకు సంబందించిన రైతు భరోసా మార్గదర్శకాలు వెలువడ్డాయని 2025 తేదీ 5 నుండి ఆన్ లైన్ లోనమోదు చేస్తున్నారని తెలిపారు.రైతులందరు వాన కాలం పంటకు పంట పెట్టుబడి సహయం కింద అందించే రైతు భరోసా కు అర్హులని అన్నారు. గతంలో రైతు భరోసా కు ధరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని కొత్తగా పట్టా పాసు పుస్తకాలు పొందిన రైతులు మాత్రమే రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు ఫారాన్ని నింపి రైతు బ్యాంకు ఖాతా వివరాలను ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాసు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ కలిపి యాచారం మండల విస్తరణ అధికారికి అందించాలని అన్నారు ఈ నెల 20 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని కావున రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.నక్కర్త, మేడిపల్లి, మల్కిజ్ గూడ, నానక్ నగర్ గ్రామాల రైతులు లు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి



శంషాబాద్, జూన్ 16 (మన సాక్షి గొంతుక:మావోయిస్టులపై దండకారణ్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలని, లేదంటే తీవ్ర ప్రజావ్యతిరేకత ఎదురవుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హెచ్చరించారు. ఆదివారం శంషాబాద్ మండల కేంద్రంలో శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో ప్రచురించిన గోడపత్రికను సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు విడుదల చేశారు.ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ,"దండకారణ్యం అడవుల్లో మావోయిస్టులను ముట్టడి చేయడం, లక్ష్యంగా 2000 మందిని ఎన్కౌంటర్ చేయాలన్నది కేంద్ర బలగాల దురుద్దేశం. ఇది శాంతికే ప్రమాదం. మావోయిస్టులతో చర్చలు జరపకుండా వారిపై దాడులు చేయడం వల్ల ఎలాంటి శాంతి సాధ్యం కాదు. చర్చలే మార్గం. కేంద్ర ప్రభుత్వం మానవహక్కులను గౌరవించి ఆపరేషన్‌ను వెంటనే ఆపాలి. ప్రజల సమర్థన కోల్పోయే ముందు తేరుకోవాలి" అని హెచ్చరించారు.చర్చలు జరిపితేనే శాంతి': పర్వతాలు ఈ కార్యక్రమంలో మాట్లాడిన సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పానుగంటి పర్వతాలు అన్నారు "మావోయిస్టులను అణిచివేయాలన్న నామమాత్రంలో ఆపరేషన్ కగార్ ముసుగులో ఆది వాసుల మీదే ఆప్రణాళికా దాడులు జరుగుతున్నాయి. ఇది రాజ్యాంగ ఉల్లంఘన. బలగాలతో ముట్టడి చేయడం ద్వారా శాంతిని తీసుకురాలేరు. సమస్యల పరిష్కారం చర్చల ద్వారానే సాధ్యమవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చలకు ముందుకు రావాలి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే ఇదే మార్గం" అని గట్టిగా పేర్కొన్నారు.జూన్ 17న ఇందిరా పార్క్ లో మహాధర్నా ఈ అంశంపై జూన్ 17న (మంగళవారం) ఇందిరాపాలేలో శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించనున్నట్లు సీపీఐ నేతలు ప్రకటించారు. ఈ ధర్నాకు రంగారెడ్డి జిల్లాలోని వందలాది కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.పోస్టర్ విడుదలలో పాల్గొన్న నాయకులు ఈ గోడపత్రిక విడుదల కార్యక్రమంలో సీపీఐ నేతలు కే. రామస్వామి, టి. రామకృష్ణ, భారతరాజు, నరసింహ, నర్రా గిరి, కే. చంద్ర యాదవ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో ఘనంగా బీఓసీ మహాసభలు



శంషాబాద్, జూన్ 15 (మన సాక్షి గొంతుక):శంషాబాద్ మండల పరిధిలో బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ (బీఓసీ) కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం హుడా కాలనీ మరియు గోల్కొండ గ్రామాల్లో శాఖ మహాసభలు జరిగాయి. రెండు సభలకూ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా హుడా కాలనీ, గోల్కొండ శాఖల నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. హుడా కాలనీ శాఖ సమావేశంఈ సమావేశానికి బీఓసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మండల కార్యదర్శి నర్రా గిరి అధ్యక్షత వహించారు. యేసు కార్యదర్శిగా, రాములు సహాయక కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నర్రా గిరి మాట్లాడుతూ,శాఖలు బలోపేతం కావాలి. కార్మికుల ఐక్యతతో ఉద్యమం ముందుకు సాగుతుంది. ఒక్కొక్కడి శక్తి చాలదు... ఐక్య శక్తితో ప్రభుత్వాన్ని ఒప్పించగలం" అన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే స్థాయికి ఎదగాలిబీఓసీ రాష్ట్ర నాయకుడు అన్నెపు ప్రభు మాట్లాడుతూ,ప్రతి కార్యదర్శి సేవకుడిగా పని చేయాలి. సభ్యత్వం పెంచడమే కాకుండా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి. శాఖలు నిస్వార్థంగా ప్రజల సమస్యలపై నిలబడాలి" అని సూచించారు.ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు మరియు బీఓసీ మండల కార్యదర్శి రాజు, నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని హామీ ఇచ్చారు. గోల్కొండ శాఖ సమావేశంఅదే రోజు గోల్కొండ గ్రామ శాఖ మహాసభ కూడా నిర్వహించబడింది. ఈ సమావేశానికి కూడా నర్రా గిరి అధ్యక్షత వహించారు. నరేష్ శాఖ కార్యదర్శిగా, అంతమ్మ సహాయక కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా బీఓసీ మండల కార్యదర్శి నరేష్ నాయక్ మాట్లాడుతూ,కార్మికుల సమస్యల పరిష్కారానికి సమర్థ కార్యాచరణ చేపడతాం. కొత్త కమిటీతో కలసి ముందడుగు వేస్తాం" అని తెలిపారు.కార్మికుల హర్షంఇరు సభల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో సమావేశాలు ఉత్సాహంగా జరిగాయి. వైద్య పథకాలు, బీమా, కార్మిక హక్కులు, హాజరు అంశాలపై చర్చ జరిగింది. నూతన కార్యదర్శుల ప్రమాణ స్వీకార కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి.సభలో పాల్గొన్న కొంతమంది కార్మికులు, "కొత్త కమిటీలు బాధ్యతాయుతంగా పనిచేస్తాయని ఆశిస్తున్నాం. సభ్యత్వం పెంపు, సమస్యల పరిష్కారంపై శ్రద్ధ పెట్టాలని కోరుతున్నాం" అని అన్నారు.

# అంగరంగ వైభవంగా చందు కురుమ పుట్టినరోజు వేడుకలు





రాజేంద్రనగర్, జూన్ 15 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):జంగయ్య కుమారుడు చందు కురుమ జన్మదిన వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పుష్పగుచ్ఛం అందజేస్తూ, చందును ఆశీర్వదించారు.ప్రముఖ నాయకులు ఆర్. గణేష్, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్, శంషాబాద్ మునిసిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, నాయకులు నాగేష్, కొలన్ మహేందర్ రెడ్డి, మధుసూదన్ తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ, "ఈ ప్రత్యేక రోజు మరింత అర్థవంతంగా మారింది. నాకు ఆశీస్సులు తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు. నాయకుల ఆశీర్వాదంతో ముందుకి సాగుతాను" అని పేర్కొన్నారు.వేదిక మొత్తం ఉత్సాహంగా మారింది. మిత్రులు, కుటుంబ సభ్యులు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలో సంగీతం, కేక్ కటింగ్ కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



# ఆపదలో తోడు.. బీఆర్ఎస్ నేతల పరామర్శ, ఆర్థిక సహాయం


లింగందన గ్రామంలో బాలమ్మ మృతి %-% కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

షాద్ నగర్, జూన్ 15 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):లింగందన గ్రామానికి చెందిన బాలమ్మ (చిన్ని వరస), అనారోగ్యంతో శనివారం ఉదయం (14 జూన్ 2025) మృతి చెందింది. ఆమె బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొమిరే బీమయ్యకు సమీప బంధువు. ఈ వార్త తెలుసుకున్న స్థానిక బీఆర్ఎస్ నాయకులు తక్షణమే మృతుల కుటుంబాన్ని పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. దీంతో పాటు కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తూ, షాద్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణ రూ.5,000, లింగందన బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు బండేల తిరుపతి రెడ్డి రూ.2,000 అందజేశారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ "ప్రజల్లోని బాధను గుర్తించి తోడుగా నిలవడమే నిజమైన ప్రజా సేవ. పార్టీ విలువలకి అనుగుణంగా మేము స్పందించాము. బాధిత కుటుంబానికి అన్ని విధాల సహాయంగా నిలబడతాం" అని పేర్కొన్నారు.ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుబ్బ సుదర్శన్ గుప్తా, చిన్న రామస్వామి, కనుగుల భాస్కర్, కృష్ణయ్య, జంగయ్య, కానుగుల శ్రీనివాస్, నాగిల్ల అజయ్, నాగిల్ల బాలయ్య, నెల్లికంటి ఇస్తారి, నాగిల్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# పోచమ్మ బోనాల పండగలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యం

మన సాక్షి గొంతుక/మల్యాల మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో ఎస్సీ కాలనీలో పోచమ్మ బోనాల పండగలో పాల్గొన్న శాసనసభ్యులు మేడిపల్లి సత్యం.ఈ కార్యక్రమంలో మ్యాక లక్ష్మణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ , మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి,కాంగ్రెస్ యువజన జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, సంత ప్రకాష్ రెడ్డి, తాళ్ల హరినాథ్,పొన్నం సాయి, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్ , కోరేపు వెంకటేష్, కొండ బత్తిని అనిల్, బత్తిని మనోజ్ కుమార్, బండి రవి,కట్కాం వినయ్, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేత నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

సిద్ధాంతవాదిగా, ప్రజానేతగా యువతకు ఆదర్శం %-% కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 15 (మన సాక్షి గొంతుక):బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి జన్మదినం సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ప్రెస్ ప్రకటనలో ఆయన పేర్కొంటూ సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన కిషన్ రెడ్డి భారతీయ జనతా పార్టీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాడు. అంబర్‌పేట్ నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా, సికింద్రాబాద్ నుంచి రెండుసార్లు ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రిగా దేశానికి సేవలందిస్తున్నాడు" అని పేర్కొన్నాడు"పార్టీ సిద్ధాంతాలకు అంకితంగా, క్రమశిక్షణతో పనిచేస్తే సాధారణ కార్యకర్తలు కూడా ఉన్నత స్థానాలకు ఎదగగలరన్న దానికి కిషన్ రెడ్డి జీవితం నిదర్శనం. అధిష్టానం ఏ బాధ్యత అప్పగించినా పట్టుదలతో పూర్తి చేస్తూ ప్రజల్లో నిత్యం ఉండే నిబద్ధత గల నాయకుడిగా గుర్తింపు పొందాడు" అని అభిప్రాయపడ్డాడు."రెండు సార్లు ఎమ్మెల్సీగా, రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశాల్లో కిషన్ రెడ్డి ప్రోత్సాహం, స్ఫూర్తి ఎంతో ఉపయోగపడింది. పార్టీ సిద్ధాంతం కోసం, ప్రజల సంక్షేమం కోసం పాటుపడే నాయకుడు. నేటి యువతకు ఆయనఆదర్శప్రాయమైన వ్యక్తిత్వం" అని వివరించాడు."ఈ జన్మదినాన ఆయురారోగ్యాలు కలగాలని, దేశ అభివృద్ధి కోసం మరింత శక్తి సామర్థ్యాలతో ముందుకెళ్లాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు.

# బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో ఖాళీ స్థలాలు కబ్జాలు



(మనసాక్షి ప్రజా గొంతుక )జూన్ 15 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి కుత్బుల్లాపూర్ బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో జోరునా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఎటువంటి చర్యలు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులకు స్థానికులు సమాచారం ఇచ్చినా చర్యలు శూన్యంపిల్లర్లతో నిర్మాణాన్ని బేస్మంట్ దశలోనే రెవెన్యూ అధికారులు కూల్చివేసిన అదే చోట పనులు ప్రారంభించి జీ ప్లస్ 3 పెంట్ హౌస్ నిర్మించి రెవెన్యూ అధికారులకు సవాలు విసురుతున్నాడు.ప్రభుత్వాలు మారినా కష్టాలు మమూలే అయ్యాయి 60 గజాల స్థలంగా కనిపిస్తే చాలు అక్షము నిర్మాణం చేపట్టి అమాయకులకు కట్టబెట్టడం మామూలుగా మారింది. అక్రమ నిర్మాణదారులు ఏకంగా సెలార్లు తీసి పిల్లర్లు వేసి ఎద్దేచ్చగా నిర్మాణాలు కొనసాగిస్తున్న రెవెన్యూ అధికారులకు అటువైపు వెళ్లి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ స్థలం కనబడితే చాలు బేస్ మీద వేసి ప్రహరీ నిర్మించి కబ్జా నిర్మించేస్తున్నారని స్థానికులు సమాచారం అందించిన రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. ఓ వ్యక్తి ఫోన్ చేసి నేను ఆ సారుతో మాట్లాడుతానని చెప్పి చర్యలు అడ్డుకోవడం గమనార్హం.వీటి వెనకాల ఓ కాంగ్రెస్ నేత సిఫార్సులు ఉన్నాయంటూ రెవెన్యూ సిబ్బంది బుకాయింపు..

# పరీక్ష రాయడానికి వెళ్లిన యువతి అదృశ్యం

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:పరీక్ష రాయడానికి వెళ్లిన యువతి అదృశ్యమైన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇబ్రహీంపట్నం సీఐ జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ కు చెందిన ఉగరాల మేఘన 23 సంవత్సరాలు తండ్రి వెంకటేష్. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాందాస్ పల్లి ఏవిఎన్ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతుంది. శుక్రవారం ఉదయం 6 గంటలకు పరీక్షకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి కళాశాలకు వెళ్ళింది. సాయంత్రం అయినా తిరిగి రాకపోవడంతో ఆమె అన్న ఆమెకు ఫోన్ చేస్తే స్విచాఫ్ వచ్చింది. వెంటనే చుట్టుపక్కల వెతికారు.ఏ ఆమె స్నేహితులను విచారించగా ఆమె పరీక్ష పూర్తి అయిన తరువాత తనను తీసుకు వెళ్లడానికి తన బంధువు వస్తున్నాడని కళాశాల బస్సు ఎక్కలేదని అతనికి తెలిపారు. దీనితో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో తన సోదరిపై మిస్సయిందని ఫిర్యాదు చేశాడు. ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు.

# భట్టి జన్మదిన సంద్భంగా ప్రత్యేక పూజలు



మన సాక్షి గొంతుక /న్యూస్ మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. గ్రామంలోని ప్రసిద్ధ పురాతన శంభు లింగేశ్వర స్వామి మరియు అభయాంజనేయ ఆలయంలో భట్టి విక్రమార్క మరియు వారి కుటుంబ సభ్యుల పేరిట అర్చన, అభిషేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా, భట్టి ఆయురారోగ్యాలు, శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని, ప్రజా సంక్షేమం మరియు రాష్ట్ర ప్రగతి కోసం వారి ఆలోచనలు, ఆశయాలు నెరవేరేలా భగవంతుడు మనోధైర్యం, అధికారం ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు జరిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువ నాయకులు బీపీ నాయక్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చేబ్రోలు రమ, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి, సీనియర్ నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు, మరీదు శ్రీనివాసరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, అంతోటి వెంకటేశ్వర్లు, మాజీ మండల పరిషత్ సభ్యులు రమేష్, శివాలయ ఆలయ కమిటీ చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాసరావు, రామాచారి యార్లగడ్డ కృష్ణయ్య, ఆళ్ల నాగరాజు గ్రామ శాఖ ఉపాధ్యక్షులు భానోత్ జ్వాల ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్, సంయుక్త కార్యదర్శి మల్లెల ఉపేందర్ కోశాధికారి గాలి రాముడు, మండల యూత్ కార్యదర్శి గుగులోత్ చందు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎం ఆర్ పి ఎస్ నూతన జెండా గద్దె ఆవిష్కరణకు భూమి పూజ..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్ ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన జెండా గద్దె నిర్మాణ కొరకు భూమి పూజ చేపట్టడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ , అర్షం వరుణ్ గాంధీ మాదిగ మాజీ ఎంపిటిసి, ఆర్షం అశోక్ మాదిగ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్, పంచనేని రాజేశ్వరరావు, ఆటో యూనియన్ అధ్యక్షులు ఉడుత తిరుపతి, ఎన్నపు రెడ్డి అనుచందర్ రెడ్డి, కుల పెద్దమనిషి అర్షం కిషన్ మాదిగ, బోయ సాంబయ్య నీరుకుల్లా ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు అర్షం అనిల్ మాదిగ ప్రధాన కార్యదర్శి కొమ్ముల శరత్ మాదిగ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విజయవంతమైన వికాసిత్ భారత్ సంకల్ప సభ




మనస్సాక్షి గొంతుక /న్యూస్ మధిర ప్రతినిధి మంద అశోక్ వికసిత్ భారత్ సంకల్ప సభ బోనకల్ మండలంలో రామాపురం గ్రామంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక సురేష్ ఆధ్వర్యంలో ముఖ్య అతిధి గా మండల ఇంచార్జి రామిశెట్టి నాగేశ్వరావు వికసిత్ సంకల్ప సభ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన గారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారం వచ్చిన 11 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా వికసిత భారత్ సంకల్ప సభ నిర్వహించటం జరుగుతుంది పార్టీ ఆధ్వర్యంలో మోడీ గారికి పాలనలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది, వికసిత్ భారత యొక్క అమృతకాలం సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాల పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, పేదలకు సేవ, అనగారిన వర్గాలకు గౌరవం, రైతు సంక్షేమం, నారీశక్తికి కొత్త ఉత్తేజం, మధ్యతరగతి జీవన సులభతరం, భారత అమృత తరం సాధికారిక, అందరికీ అందుబాటులో ఆరోగ్యం, దేశం దేశభద్ధతికి తొలి ప్రాధాన్యత, సులభమైన వ్యాపారం మౌలిక సదుపాయాల అభివృద్ధి మార్గం, యోగాడే , తదితర అంశాల గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ సి మోర్చా ఉపాధ్యక్షుడు తాళ్లూరి సురేష్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి యువమోర్చా మండల అధ్యక్షుడు కాలసాని పరుశురాం ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు మరీదు పరశురాముడు, సీనియర్ మండల నాయకులు బి రామకృష్ణ ,బోయినపల్లి గోపాల్, రంగయ్య శాస్త్ర దొంతు రాధాకృష్ణ, బల్లె పోగు నరేష్ బెజవాడ నాగరాజు, డివి రామారావు, మరీదు రామారావు మరియు రామాపురం గ్రామ నాయకులు అచ్యుతరావు, మేకల శ్రీను కాశి బోయిన శ్రీను గార్లపాటి దాసు కాశిపోయిన గోపి కొమ్మినేని నాగరాజు కాశి బోయిన అనూష గద్దల లక్ష్మి గుడుపుడి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల సంస్కారాల వార్షికోత్సవం...



(మన సాక్షి గొంతుక ):జూన్ 15విశ్వ హిందూ పరిషత్ వనపర్తి జిల్లా,ఖిల్లా గణపూర్ మండల కేంద్రంలోని శ్రీ కుమ్మరి వీధి ఆంజనేయ స్వామి దేవాలయం లో బాల సంస్కారాల వార్షికోత్సవ%శీ% సందర్భంగా పోషకులు పెద్దలు పల్లాటి నాగయ్య ఒక కేంద్రాన్ని సందర్శించి సమీక్ష జరిపి తగు సూచనలు ఈచ్చారు.తరువత అగారం జోతి అమ్మ ఉపాధ్యాయులు కలిసి సంస్కార శిక్షణ విబాగ్ మండల ప్రముఖ్ గా తిరుపతయ్య ఉపాద్యాయుడు సహ ప్రముఖ్గా ప్రకటన చేసి ఓంకారం తెలుపటం జరిగింది.

# టిపిసిసిప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ నీ కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్మన సాక్షి గొంతుక జూన్ 15 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హైదరాబాద్ తన నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి హుజురాబాద్ నియోజకవర్గం స్థానిక సంస్థల విషయంపై చర్చించి. యువతకు మంచి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు,రాజకీయ సమస్యలపై దృష్టి పెట్టాలని పిసిసిని కోరారు,ఈ కార్యక్రమంలో హుజరాబాద్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, పంజాల అరవింద్ హుజూరాబాద్ నియోజకవర్గ ఎన్ఎస్ యుఐ అసెంబ్లీ అధ్యక్షుడు బోయిని హనుమాను ప్రసాద్. కమలాపూర్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు, బొంకూరి కుమార్ యాదవ్ కమలాపూర్ ఎన్ఎస్ యుఐ నాయకుడు బొంకూరి రమేష్ లు తదితరులు పాల్గొన్నారు



# బ్యాడ్మింటన్ పోటీలు క్రీడాకారుల్లో పోటీ తత్వం, మరింత నైపుణ్యాన్ని పెంచుతాయి :

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



(మన సాక్షి గొంతుక )జూన్ 15 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి 130 – సుభాష్ నగర్ డివిజన్ ఎస్.ఆర్ నాయక్ నగర్ ఇండోర్ స్టేడియం నందు గత రెండు రోజులుగా "ఏస్ స్పోర్ట్స్ క్లబ్" ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు క్రీడాకారుల్లో పోటీ తత్వం, మరింత నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని, నేటి ఆధునిక యాంత్రిక జీవితంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడను అలవర్చుకుంటేనే మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వం పెంపొందుతున్నారు. అనంతరం ప్లాటినం విభాగం, గోల్డ్ విభాగాలలో విజేతలుగా నిలిచిన చంద్రబాబు, దిలీప్, చంద్ర గోపి, ఎస్విఎల్ ప్రసాద్, స్వామి, రామంత్, అశోక్, జీవన్ లతో పాటు రన్నరప్ గా నిలిచిన శ్యామ్, భరత్, భరత్, జితేంద్ర, ప్రసాద్, అశోక్, కన్న, జ్యోతిర్మయి లతో పాటు తృతీయ, నాల్గవ స్థానం సాధించిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జి.హేమలతా సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఏవి శేషా చారి, భాస్కర్ రెడ్డి, అనిల్, ఎస్.ఆర్. నాయక్ నగర్ , అపురూప కాలనీ, మోడీ బిల్డర్స్, జనప్రియ అపార్ట్మెంట్ లకు కార్యవర్గ సభ్యులు రమణ, రామకృష్ణ, సత్యనారాయణ, గణేష్, పూర్ణచందర్ గుప్తా, మహేష్, దుర్గా ప్రసాద్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ డాక్టర్ అవార్డును అందుకున్న డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్




మన సాక్షి గొంతుక న్యూస్/హైద్రాబాద్:సుమన్ టీవీ ఆద్వర్యంలో 'బెస్ట్ డాక్టర్ అవార్డ్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్' హైద్రాబాద్ లోని హైటెక్ సిటీలో హెచ్ఐసిసి లో నిర్వహించిన కార్యక్రమంలో బెస్ట్ డాక్టర్ అవార్డును టిపిసిసి సభ్యుడు,జనగామ కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీ నారాయణ నాయక్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా అందుకున్నారు.

జనగామ జిల్లాలో గల అత్రి మహర్షి గురుకుల విద్యాలయం లో చదువుకున్న పూర్వ విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏనుగు నర్సిరెడ్డి మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యార్థుల మధుర జ్ఞాపకాలను ఒకరినొకరు పంచుకోవడం జరిగింది.




మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్:

# జనగామలో మహాకవి శ్రీశ్రీ వర్ధంతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:శ్రీశ్రీ కళావేదిక జనగామ జిల్లా కమిటీ అధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీ వర్ధంతి వేడుకలు స్కాలర్ గ్రామర్ స్కూల్ లో ఆదివారం ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ కార్యక్రమానికి కళావేదిక రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్ అధ్యక్షత వహించారు.సభలో పలువురు మాట్లాడుతూ పేదల కష్టాలు కడగండ్లు కవితా వస్తువుగా స్వీకరించి మహాకవి శ్రీశ్రీ సృజించిన సాహిత్యం అజరామరం అని అన్నారు.సమసమాజ నిర్మాణానికి శ్రీశ్రీ కవిత్వం పునాదులు వేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కవులు కళాకారులు సాంబరాజు యాదగిరి, జి.కృష్ణ,పెట్లోజు సోమేశ్వరాచారి,అయిలా సోమనర్సింహచారి,నక్క సురేష్, చిలుమోజు సాయికిరణ్,డాక్టర్ వేముల సదానందం, పొట్టబత్తిని భాస్కర్,గడ్డం మనోజ్ కుమార్,రంగరాజు ప్రసాద్,గూటం రమేష్,తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్,గుండె కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అవార్డు గ్రహీతకు సన్మానం



ముస్తాబాద్ మన సాక్షి ప్రతినిధిడాక్టరేట్ అవార్డు గ్రహిత యెల్ల రాంరెడ్డికి బాల్యమిత్రులు ఘనంగా సన్మానించారు. రాంరెడ్డి చేసిన సామాజిక సేవలను గుర్తించి తమిళనాడులోని హొసూరు యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా యెల్ల రాంరెడ్డికి శాలువా కప్పి, పూలమాలలు వేసి సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కస్తూరి శ్రీనివాసరెడ్డి, బీసీ స్టడీ డైరెక్టర్ జెల్లా వెంకటస్వామి, ఆరేపల్లి రఘుపతి, దమ్మ రవీందర్ రెడ్డి, కట్ట బాపు రావు, ఏనుగు వేణు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కలకొండ కిషన్ రావు, కృష్ణ, కోంపల్లి శ్రీనివాస్, సత్యం తదితరులున్నారు.

# వృద్ధాశ్రమంలో చీరలు,టవల్స్,వస్త్ర దానం,పండ్లు పంపిణీ





మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:పట్టణంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో ఓడపల్లి శాంతాదేవి 4 వర్ధంతి సందర్భంగా వృద్ధులకు చీరలు టవల్స్ వస్త్ర దానం అరటి పండ్లు అందించి ఘనంగా ఓడపల్లి శాంతా దేవిని కుటుంబ సభ్యులు స్మరించుకున్నారు. ఈకార్యక్రమాన్ని భర్త ఓడపల్లి నాగభూషణం కూతురు అల్లుడు రవళి భరత్, స్వప్నిల్ ఇందు కుటుంబ సభ్యులు భాగస్వాములై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఓడపల్లి శాంతాదేవి కుటుంబ సభ్యులను అభినందించారు. జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ప్రజలు సందర్భం ఏదైనా కానీ నిరాశ్రయులకు అనాధలకు వృద్ధులకు అండగా నిలబడాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు నల్ల వినోద్,బింగి నర్సింహులు,లకన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి అండగా బిఆర్ఎస్ పార్టీ

### గ్రామ శాఖ అధ్యక్షులు వట్టి మల్లేష్ యాదవ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండల పరిధిలోని తిప్పాయిగూడ గ్రామానికి చెందిన బుర్రి శ్రీనివాస్ గతంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి తీవ్ర అనారోగ్యంతో ఉన్నాడు. అతని ముగ్గురు పిల్లలకు చదువుకోవడానికి చాలా ఇబ్బందిగ ఉందన్న విషయం తెలుసుకొని, తిప్పాయిగూడ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వట్టి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం మొత్తం చదువుకు ఉపయోగపడే నోట్ బుక్స్, వస్తువులను వాళ్లకు అందజేశారు. కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు ఆవుల శ్రీను యాదవ్, గ్రామ సీనియర్ నాయకులు వర్ధ%శీ% చంద్రయ్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆవుల శివకుమార్, జెనిగె శ్రీశైలం, గుంతకండ్ల మల్లేష్, బోయ రవి, చిల్లాపురం స్వామి, బోయ పెంటయ్య, బుర్రి నరసింహ, సీతా కుమార్, యూత్ అధ్యక్షులు చెక్క యాదగిరి, టిఆర్ఎస్వి యూత్ అధ్యక్షులు ఆవుల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరం



మన సాక్షి గొంతుక ప్రతినిధి తుర్కయంజాల్: నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరంలాటిందని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన తొర్రూరు క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలకు సంబంధించిన 74 మంది లబ్ధిదారులకు రూ.32 లక్షల 16వేల 500 రూపాయలను చెక్కులను ఆయన లబ్ధిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయించి లబ్ధిదారుల కుటుంబాల సభ్యులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తండ్రి ప్రేమ మాటల్లో చెప్పలేనిది.. సాహితి...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 15 హైదరాబాద్ తండ్రి ప్రేమ అనేది ఒక ప్రత్యేకమైన అనుబంధం అది మాటల్లో చెప్పలేనిది కానీ పిల్లల జీవితంలో తండ్రి మార్గదర్శకంగా ఉంటారని పురాణం ఉపేందర్ కుమార్తె సాహితి అన్నారు. ప్రతి బిడ్డకు తండ్రి మొదటి హీరో అవుతాడు. తండ్రి అతని పిల్లల కోసం అందరికంటే గొప్పగా ఉండాలని కోరుకునే గొప్ప వ్యక్తి అని మరియు వారి కోసం తనను తాను ముందుగా మార్చుకొని జీవనం కొనసాగిస్తాడు అని ఆమె అన్నారు. తండ్రి ప్రేమ అనేది పిల్లల ఎదుగుదలకు చాలా ముఖ్యం అతను పిల్లలకు ఇచ్చే ధైర్యం అని నమ్మకమని మరియు భద్రతను అందిస్తాడని సాహితి అన్నారు. తండ్రి ప్రేమ అనేది పిల్లలకు ఆదర్శమని అతని పిల్లలకు కష్టపడి పనిచేయడం నిజాయితీగా ఉండడం మరియు ఇతరులకు సహాయం చేయడం నేర్పిస్తారని అతను తన పిల్లల కోసం రోల్ మోడల్ గా ఉంటాడని అలాగే మా నాన్న ఉపేందర్ కూడా ఇలాగే మమ్మల్ని పెంచారని సాహితి అన్నారు. తండ్రి ప్రేమ పొందడం అనేది ఒక వరమని ప్రతి ఒక్కరు వారి తండ్రి ప్రేమను అభినందించాలి వారి ప్రేమను ఆస్వాదించాలని సాహితి అన్నారు. ఫాదర్స్ డే దినోత్సవం సందర్భంగా సాహితి తన తండ్రి అయిన పురాణం ఉపేందర్ కి ఒక బహుమతి సమర్పించారు.

## బి.సి.ల చైతన్యం మన ఆలోచన సమితి లక్ష్యం: చంద్రశేఖర్

# మ.ఆ.సా.స.జెండా ఆవిష్కరించిన కన్న పరశురాములు




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:రాజకీయాలకు అతీతంగా బీసీలను ఐక్యం చేసి చైతన్య పరచడమే మన ఆలోచన సమితి లక్ష్యమని ఆ సంస్థ రాష్ట్ర కార్య దర్శి గునిగంటి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం ఉదయం జనగామ అంబేద్కర్ చౌరస్తా వద్ద మన ఆలోచన సాధన సమితి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మా ఆసాస స్థానిక నాయకుడు జి.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ బిసి నాయకుడు కటకం నర్సింగరావు ఆధ్వర్యంలో ఏప్రిల్ 15 న హైదరాబాద్ లో మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావం జరిగిందని తెలిపారు. ఆత్మన్యూనతాభావం వదలి సామరస్య వాతావరణంలో శాంతి యుతంగా మన హక్కులు సాధించుకునేందుకు చైతన్యవంతులమై సమిష్టిగా రాజ్యాధికార దిశ వైపు అడుగులు వేసే ప్రయత్నంలో భాగంగా ప్రతి గ్రామానికి ఈ ఆలోచన చేరవేస్తున్నామని,ఇందుకు బిసి సమాజాల నుండి మంచి స్పందన లభిస్తున్నదని ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. తొలుత తెలంగాణ ఉద్యమ నేత జనగామ జిల్లా బిసి నాయకుడు కన్నా పరశురాములు మన ఆలోచన సాధన సమితి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు,తమ వాటా తమకు కావాలని అడిగే స్థాయికి వచ్చారని ఇప్పుడు బీసీలు,రాజ్యాధికారానికి రావడం అనివార్యమైన పరిస్థితులు ఉన్నాయని,ఈ లక్ష్య సాధనకు బీసీలంతా ఐక్యంగా కలిసి పనిచేయాలని సూచించారు. బిసి నాయకుడు విశ్రాంత ఆర్మీ వైద్య ప్రముఖులు డా.కల్నల్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ బిసి లు అగ్రకుల నాయకుల వెనకాల తిరిగే అలవాటు నుండి బయటపడాలని సూచించారు. నాడు మన పూర్వీకులు అగ్రకుల నాయకుని చక్రం బండివెనకాల పరిగెత్తే వారని నేడు మనం కార్లలో వారి వెనకాల పరుగెడుతున్నామని అన్నారు. ఈ పరిస్థితి నుండి బయట పడాలని అందుకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మన సత్తా చూపాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి సి.సత్యనారాయణ మాట్లాడుతూ మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ బోతున్న ప్రణాళిక గురించి వివరించారు. ఇంకా ఈ సమావేశంలో స్థానిక నాయకులు బొమ్మకంటి అనిల్ కుమార్,ఉలిగిల్ల చంద్రయ్య,ఉల్లెంగుల నరసింహ,డి.రమేష్,మంగళంపల్లి రాజు,మార్క ఉపేందర్,ఆకుల క్రాంతి,వంగ భీమరాజు,అంబటి రాజయ్య,జగన్నాథం,నర్మేట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్ల బోనాల ఉత్సవాల్లో

బోన%శీ%మెత్తిన మెదక్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు జడ్పిటిసి పట్లోరి మాధవి

### గ్రామ దేవతల కృపతో ప్రజలు ఆనందంగా ఉండాలి



(మన సాక్షి గొంతుక) జూన్ 15 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధిమెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డిగ్రామ దేవతల కృపతో ప్రజలు అందరు ఆనందంగా ఉండాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి అన్నారు శంకరంపేట్ ఆర్ మండల పరిధిలోని అంబాజీపేట, వెంకట్రావుపల్లి,రుద్రారం,గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన అమ్మవార్ల బోనాల ఉత్సవాల్లో మెదక్ బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళల తో కలిసి బోనం ఎత్తుకొని అమ్మవార్లకు సమర్పించారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ దేవతల కరుణా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే గారిని శాలువాతో ఘనంగా సన్మానించారుఈ శంకరంపేట్ ఆర్ తాజా మాజీ జడ్పిటిసి పట్లోరి. మాధవి రాజు,మండల మాజీ రైతు బంధు అధ్యక్షులు లక్ష్మ రెడ్డి, సర్పంచ్ లు , శ్రీనివాస్ రెడ్డి, సాన. సాయిలు, పోచయ్య, లక్ష్మణ్, నాయకులు సుధాకర్ రావు, హేమ. చంద్రం, గొండ. స్వామి, బాగా రెడ్డి, సంజీవ రెడ్డి, భూపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, హేమ.శ్రీనివాస్, ప్రసాద్, రాజ్ కుమార్, నరేష్,నాగరాజు, నవీన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మల్యాల మండలం మున్నూరు కాపు నూతన కార్యవర్గం ఎన్నిక

మన సాక్షి గొంతుక / మల్యాల మల్యాల మండలం మున్నూరు కాపు సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మరాఠీ సత్తయ్య, గౌరవ అధ్యక్షులుగా నేళ్ల రాజేశ్వర్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా నలుగొండ సురేష్, ప్రధాన కార్యదర్శిలుగా రౌతు రవి,వెలుగొండ గంగాధర్, దిండు ప్రవీణ్ కోశాధికారి, మరాఠి శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శిలుగా దొనగంటి గంగాధర్, గాండ్ల మల్లేశం, మల్లేశం, సలహాదారులుగా కొల్లూరి గంగాధర్ ఎన్నికయ్యారు,

## మున్నూరు కాపు ఉపాధ్యక్షుడి కి సన్మానం



మన సాక్షి గొంతుక/మల్యాల మున్నూరు కాపు సంఘం మల్యాల మండల ఉపాధ్యక్షుడు ఎన్నికైన నూకపల్లి గ్రామం మాజీ ఉప సర్పంచ్ నలుగొండ సురేష్ ను బిజెపి మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసిన నాయకులు ఈ కార్యక్రమం లో బల్వంతాపూర్ మాజీ ఎంపీటీసీ సంగని రవి, నక్క ఆనందం, పరమేష్,శ్రీనివాస్, వంగల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపుతోనే కేటీఆర్ కు నోటీసులు...

కెటిఆర్ సేన మెదక్ జిల్లా అధ్యక్షుడు ఉప్పలపు లింగంరాజ్



(మన సాక్షి గొంతుక )జూన్ 15 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి రాజకీయ కక్ష సాధింపులతోనే కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు నోటీసులు పంపించిందని కేటీఆర్ సేన మెదక్ జిల్లా అధ్యక్షుడు లింగం రాజ్ ఆరోపించారు. ఏసీబీ అధికారులు గతంలో ఒకసారి కేటీఆర్ ను సుదీర్ఘంగా విచారించి ఏమీ తేల్చలేకపోయిన సందర్భాన్ని గుర్తు చేశారు. ఫార్ములా-ఈ రేస్ సజావుగా సాగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలు జరుగకున్నా, ఎటువంటి అవినీతి చోటుచేసుకోకున్నా కేటీఆర్ ను విచారించడం చట్ట వ్యతిరేకమని ఉప్పలపు లింగంరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక హామీలను అమలుచేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటి కుయుక్తులు పన్నుతున్నదని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ రేస్ నిర్వహించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నగరానికి ప్రత్యేక పేరు ఖ్యాతి లభించి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడానికి దోహదపడిందని వివరించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే వారిపై అధికార పక్షం అక్రమ కేసులు బనాయిస్తూ,కక్షపూరిత రాజకీయాలకు పాల్పడడాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని చెప్పారు. ఇటువంటి కుట్రలు, కుయుక్తులకు బీఆర్ఎస్ నాయకులు,శ్రేణులు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడబోరని కేటీఆర్ సేనా మెదక్ జిల్లా అధ్యక్షుడు లింగంరాజ్ స్పష్టం చేశారు.

## ఘనంగా జరిగిన డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



మన సాక్షి గొంతుక /న్యూస్ మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ ఎస్సీ కాలనీ గ్రామ శాఖ మహిళా నాయకురాలు రాయల ప్రభావతి మందా రేఖ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నూతనంగా నియమింపబడ్డ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ తోటపల్లి స్వామి ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు మహిళా అధ్యక్షురాలు చేబ్రోలు రమ శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పగిడిపల్లి కిషోర్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ చేబ్రోలు వెంకటేశ్వర్లు నాయకులు పసంగలపాటి కోటేశ్వరరావు బీపీ నాయక్ మాజీ అధ్యక్షులు మరిది శ్రీను శివాలయ కమిటీ చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాసరావు గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బానోతు జ్వాలా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ అవార్డు గ్రహీత మద్దాలి కి వనపర్తి లో పౌర సన్మానం....




ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 15 (మన సాక్షి గొంతుక వనపర్తి జిల్లా వాసి, సీనియర్ జర్నలిస్టు మద్దాలి వెంకటేశ్వరరావు నిర్మించిన చదువుకోవాలి సినిమా కు తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డును ప్రదానం చేయటంతో వనపర్తి లో ఆయనకు అఖిల పక్ష ఐక్య వేదిక ఆదివారం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో పౌర సన్మానం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్,రామస్వామి, నాగరాజు తో పాటు బక్షి శ్రీధర్ రావ్ ఆధ్వర్యంలో విలేకరులు. బాను,చంద్రశేఖర్, శ్రీకాంత్ మరియూ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.